# భవిష్యత్తుకు జాగ్రత!

కె. వి.
సూర్యనారాయణ

మా ఆవిడలాగే మా గడియారము కూడా కాస్త కాదు జాస్తీగా చురుకైనది. తెల్లారకుండా టకటకా ఏడు కొట్టేసింది. తెల్లారిందేమో చూసిరమ్మని మా సరోజినిని వీధిలోకి పంపించాను. ఏమో చీకట్లో తెలవటంలేదు దీపం వెలిగించి చూడనాఅంది అతి తెలివిగా. ఇతఃపూర్వము వాడుకొనేవిట్టునే. నాకు నవ్వురాలేదని తను Shakespeare మొహాము పెట్టుకొని చకచకా చీపురుకట్ట పుచ్చుకొని బర్రూబర్రూ వీధిగది ఊడ్చేసింది.

విధిలేక లేచి వీధిలోకి వెళ్లాటప్పటికి ఎనిమిది గణగణ లాడించేసింది. తప్పదురా దేవుడా అని స్నానంచేసి భోంచేసి దస్త్రం చేత్తో పట్టుకుని ఆఫీసుకి బయలుదేరే టప్పటికి అనుకోకుండా పదకొండు మోగేసింది.

నవ్వుకుంటో సెగునానికి కాదు సిగరెట్లకి వీధిలో నిలబడేటప్పటికి లోపల నుంచి ఈవేళేనా మరచిపోకండే అంటూ కిన్నరవాణి మేళవించింది. ఆఁ ఏమిటి... అహాఁ అదాఁ తెలిసిందిలే అంటూ తెలవక పోయినా తెలిసినట్టు బుర్ర ఊపించి బర్రున సైకిలుఎక్కి ఆఫీసుకు హాజరయ్యా.

ఆఫీసరుకు నాకూ రోజూరోజూ చిర్రుబుస్సు అనే వ్యవహారం రాజీకొచ్చింది. ఆవేళేదో మా అయ్యరుగారు చాలా హుషారుగా ఉన్నారు. దానికి కారణం అయ్యరుగారి ఆవిడ స్వయముగా సాంబారు చేసి ఇవ్వడమేనని వారి సొంత peon లో పాయికారీగా తెలియచేసాడు. సరోజిని తెమ్మంది ఏమిటా అనుకుంటో ఫైల్సు తిరగేస్తున్నా వెధవ ఆఫీసు గడియారము చురుగ్గా తిరగదు. మందకొడి వ్యవహారం. లోపాయికారీలో అయ్యరు దానికి నల్లమందు వేస్తాడని Interval చూపింది...సిగరెట్ ముట్టించి బుర్ర కాళీచేసి బొర్ర పూరెక్కించా, అప్పటి కనుక్కోకుండా సరోజ Black-Market లోనైనా సరే క్యూటికూరా తెమ్మందికదాని జ్ఞాపక మొచ్చింది. వారం రోజులనుంచి వాయిదా వేస్తున్న సినీమా సంగతి ఈవేళకైనా విచారణకు తీసుకొస్తారా అన్నవ్యవహారం కూడా గుర్తుకొచ్చింది. ''రోజుకు పావలాచొప్పున భవిష్యత్తుకు జాగ్రత్త పెట్టండి'' అన్న ప్రభుత్వపు ప్రకటన గుడిగోడలమీద తాటికాయంతఅక్షరాలతో కనిపిస్తోంది. మనస్సాలోచనలో పడింది. రోజుకు పావలాకూడ దియ్యాలి. పావలాలతో ఏమవుతుంది? ఏమీఅవదు.

అయినా రోజూ పావలాకూడ దీస్తే నెలకు ఎనిమిదిలోపు. సాలుకు 90 రూపాయలు. అబ్బో! చాలానే అవుతుంది అలా అవుతే మనఖర్చు ఎల్లావున్నా ఆడాళ్ళ ఖర్చులో కూడా దియ్యాలి. ఈవేళ సినీమాకు వెళ్ళకూడదు. అనుకొంటూ మళ్ళీ కుర్చీదగ్గర కూలబడ్డా చకచకా Work సాగు

తోంది. సినీమామాట మళ్ళా చెవుల్లో రింగున మోగుతోంది. అబ్బే సినీమా కెడితే మూడురూపాయలు దండుగ. ఈవేళ సాయంత్రం ఏడవుతేకాని ఇంటికి వెళ్ళకూడదు అని తీర్మానించుకున్నా. అయినా పౌడరుసంగతి! ఇదమిద్ధం తేలటం లేదు. నీ ఇష్టం పోపో అని ఆఫీసు గడియారము ఐదు కొట్టేసింది.

సినీమా కెళ్ళకపోయినా పౌడరు పట్టికెడ్తే కొంత గొడవొదుల్తుందని ఆలోచించా. నెలాఖరు. చేతిలో డబ్బులేదు ఏమిట్రా భగవంతుడా దీని కుపాయమని కాలవగట్టుని మఱ్ఱిచెట్టుక్రింద కూర్చున్నా. కూర్చునీ కూర్చోగానే బ్రహ్మాండమయిన ఆలోచన బుర్రలో కొచ్చింది. లేచి పైకి చూసి మఱ్ఱిచెట్టు ఎలాయినా బోధివృక్షమనుకొని ఉషారుగా బయలుదేరా.

పంపు మైదాకొన్నా పాతడబ్బాల వాడిదగ్గర వున్న క్యూటికూరా పౌడరు టిన్నుకొన్నా మైదా వాడిచేతే సవ్యంగా దానిలోకి రవాణా చేయించా. 7½ అయాటప్పటికి మహోత్సాహముతో ఇంటికివెళ్ళా. ఇంటికి వెళ్ళాటప్పటికే వుంది? తాళంకప్ప గొండాన్ని ముద్దెట్టుకుంటోంది. ప్రక్కింటి ఆండాళ్ళమ్మగారొచ్చి తమ్ముడుగారూ మరదలు మీకోసం ఇంతవరకూ చూసి మేజిస్ట్రేటుగారి పెళ్ళాంతో సినీమాకెళ్ళింది అండీఅంది. ఇంకేమిటి చేసేదీ? Shakespeare మొఖము వేయక? ఆడాళ్లతో వెడితే ఇంకోరెండు ఎక్కువ ఖర్చు. అంతటిలోకి ఎదురింటివారి గోడమీద భవిష్యత్తు జాగ్రత్త ప్రకటన మళ్ళీ ప్రత్యక్షం.


ఉదయం ఆయాసం

దేహములోని శక్తి అధికముగా వ్యయమౌటవల్లనే నిస్సత్తువ యేర్పడుతుంది. అధికముగా వ్యయమయ్యే యీ జీవశక్తిని తిరుగా సమకూర్చుకొనుటకు సకాలములో శ్రద్ధవహింపకపోతే, మీ దేహము దారుణమైన బలహీనతకు యెరయౌతుంది. కనుక వెంటనే జీవామృతముద్వారా అధికశక్తిని సమకూర్చుకోవలెను. జీవామృతములోని ప్రతియొక్క బిందువు పుష్టిదాయకమైనది; చైతన్యదాయకమైనది. అంతేగాక ఆరోగ్య బలములను ప్రసాదించును. ఏబది సంవత్సరములుగ ప్రసిద్ధిగన్న భారతీయ టానిక్కు జీవామృతము అని సర్వదా జ్ఞాపకముంచుకొనుడు.



ఇంతటి దారుణమైన నీరసాన్ని కూడా నిర్మూలించగల ఉత్తమ రసాయనం.

జీవామృతము

(అన్ని మందుల షాపులలోను దొరకును)
ఆయుర్వేదాశ్రమము లిమిటెడ్,
79, గోపతి నారాయణచెట్టి రోడ్,
త్యాగరాయనగర్, మద్రాసు.